ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003
ఉదయం ★ ★
Regd: A-394

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు
క్యాజువల్ 99 అం॥ వరకు
కంట్రాక్టు కాలం అం॥ 1కి 4-00
100 అం 12 నెలలు „ 3-00
కంపెనీలు, పెండరు. కోర్టు నోటీసులు „ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు „ 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

110243

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28-00	రు 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-00
నెలకు	రు. 2-85	రు. 2-25

సంపుటి: 2 సంచిక: 111 * సికిందరాబాద్. 23-1-1962 మంగళవారం * 4 పేజీలు: 7 నయాపైసలు

వివిధ నియోజకవర్గాలలో నామినేషన్ పత్రాల పరిశీలన సమాప్తి

జంట నగరాలలో 83 మందిలో ఒక్కరి అభ్యర్థిత్వానికే అనుమతి నిరాకరణ

రాష్ట్రంలో రిపబ్లిక్ దినంనాటినుంచి ఉధృత స్థాయిలో ఎన్నికల సమరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జనవరి 22

రాష్ట్రంలోని 300 అసెంబ్లీ స్థానాలకు 43 లోకసభ స్థానాలకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లు నేడు పరిశీలించారు

జంటనగరాలలోని 11 అసెంబ్లీ నియోజకవర్గాలకు 83 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా ఒకే ఒక్క అభ్యర్థి నామినేషన్ పత్రాలను మాత్రం కేరీ వద్దనే రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించారు. హైదరాబాద్ నియోజక వర్గంలో నామినేషన్ దాఖలు చేసిన శ్రీ యమ్. రామస్వామికి కనీస వయోపరిమితికన్నా వయస్సు తక్కువ అయిన కారణంగా అనుమతి నిరాకరించటం జరిగినది.

జంటనగరాల పార్లమెంటరీ నియోజకవర్గాలకు దాఖలైన 12 నామినేషన్లు శ్రీ జి. మల్లారెడ్డి నామినేషన్ మినహా మిగిలినవన్నీ సక్రమంగా ఉన్నట్టు తేలినది. ఈ అభ్యర్థి నామినేషన్ పత్రాల విషయంలో తన నిర్ణయాన్ని శనివారం వరకు వాయిదా వేయవలసినదని రిటర్నింగ్ ఆఫీసరు తెలిపారు.

మేడ్చల్ నియోజకవర్గంలో ముగ్గురి నామినేషన్ పత్రాలను అయోగ్యత కింద తిరస్కరించారనియనే కారణంగా రిటర్నింగ్ ఆఫీసరు తిరస్కరించారు. ఇదే నియోజక వర్గంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి పోటీ చేస్తున్నారు.

హైదరాబాదు తూర్పు నియోజక వర్గం (రిజర్వ్డ్) శ్రీ బి. త్రిలోక్ సింగరావు నామినేషన్ పత్రాలను ప్రతిపాదకులలో అవసరమైన వ్యక్తికి మాత్రం పరోక్షంగా పత్రాలను సమర్పించినందున నిరాకరించడం జరిగినది.

ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి (మేడ్చల్) సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి మామిడి మాదిగ, కేంద్ర పౌర విమానయాన ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహిద్దీన్ నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు ప్రకటించడం జరిగింది.

పి. టి. ఐ. ఇంకా తెలిపిన వివరాలను తెలిసినదనగా

రాష్ట్రంలోని 300 అసెంబ్లీ స్థానాలకు సుమారు 1600 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అన్నిస్థానాలకు అభ్యర్థులను నిలబెట్టిన జాతీయ పార్టీ కాంగ్రెస్ ఒక్కటే.

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన కమ్యూనిస్టు పార్టీ 133 స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టి 12 స్థానాలలో స్వతంత్రులను బలపరుస్తున్నది. స్వతంత్ర పార్టీ నగారికెగా నీళ్లు పోటీచేస్తూ మరో ఎనిమిది పార్టీ రహితులను బలపరుస్తున్నది.

ఇంతేకాక పోషలిస్ట్ ఎకానోమిక్ లిబరేషన్, జనసంఘం, క్లీన్ (పూర్వం కాంగ్రెస్ జి. జయకృష్ణ మంత్రిత్వ వర్గం) పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్థానానికి పోటీచేయడం, గమనార్హం. ప్రధాన మంత్రి నెహ్రూ, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్, పరిశ్రమల మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఉప్పువలి వ్యవహారాల మంత్రి శ్రీ యమ్. వీరసింగారావు మరియు మరికొందరు రాష్ట్ర మంత్రులు కూడా పోటీ చేస్తున్నారు.

విశాఖపట్నం దక్షిణ అసెంబ్లీ నియోజక వర్గంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎ. కాశీశ్వరరావుతో కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ కె. లక్ష్మణబాబు, ప్రజాపార్టీ అభ్యర్థిగా శ్రీ పి. శతవధి పోటీ చేస్తున్నారు. హోం మంత్రి శ్రీ హెచ్. నీలకంఠారెడ్డి ఆదోని నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.

అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షమైన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. సుందరయ్య గన్నవరం నియోజక వర్గంనుంచి, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. అప్పన్న సోంపేట నియోజక వర్గంనుంచి పోటీ చేస్తున్నారు. ప్రజాపార్టీ నాయకుడు, మాజీ మంత్రి అయిన శ్రీ తెన్నేటి విశ్వనాథం ఏలూరు పట్టణం నుంచి రెండు నియోజక వర్గాలనుంచి పోటీచేస్తున్నారు.

ప్రథమ ఆంధ్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన శ్రీ టి. నాగిరెడ్డి పుట్లూరు నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

జంటనగరాలలో ఏ నియోజక వర్గాలలో 1600 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అన్నిస్థానాలకు

'అష్టగ్రహ కూటా'నికి నెహ్రూకు షష్ట్యాష్టకం

రోపర్, జనవరి 22

"విశ్వంతో పోల్చితే భూమి ఒక చిన్న పలుమచ్చంటిది. చిన్న పలుమచ్చంటి భూమిపై వివిధ నివసిస్తున్న మనుష్యుల జీవితాలపై బ్రహ్మాండమైన గ్రహాల అధికమైన శక్తి కమజడుస్తాయంటే నేను నమ్మలేకుండా ఉన్నాను. ఈ అష్టగ్రహకూట ఉత్పరిత వివరణ యోగాదా, వీటి అంతరార్థాలూ నాకేమీ బోధపడడం లేదు." అని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ ఒక సభలో వ్యాఖ్యానించారు. యుక్కలను లెక్కిస్తూ జ్యోతిష్య ప్రకృతిశాస్త్రంలను కేంద్రీకరించి మానవాభ్యుదయానికి కృషి చేయాలని ఆయన సలహానిచ్చారు.

అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు

జనవరి 24 న ఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ జనవరి 22

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంట్ వీర్ మార్షల్ అన్వార్ హజమ్ అమర్ జనవరి 24 న ఢిల్లీకి రానున్నారు. ఆయన 3 రోజులపాటు ఇండియాలో ఎర్పర్చుతారు.

జపాన్ రాజకుమార దంపతులు

పాకిస్తాన్ వెళుతూ కలకత్తాలో మజిలీ

కలకత్తా, జనవరి 22

జపాన్ రాజకుమార దంపతులు ప్రిన్స్ అకిహిటో ప్రిన్సెస్ మిచికో పాక్ వ్యాపకనుకు పోయే విమానం లోకియోనుంచి కరాచీ వెళుతూ మధ్యలో నేడు ఇక్కడ మజిలీ చేశారు.

సోషలిస్ట్ వ్యవస్థకు భారత ప్రజల మహాప్రస్థానం

ఈనాడు దేశంలో ఒక మహత్తర విప్లవావిష్కరణ జరుగుతున్నదని ప్రధాని నెహ్రూ అభిభాషణ

రోహిటర్ జనవరి 22

నలభై రెండుకోట్ల మంది భారత ప్రజల జీవితాన్ని సోషలిస్ట్ ప్రాతిపదికపై ఉన్నత పథాలకు చేర్చగల ఒక మహత్తర విప్లవం ఈనాడు దేశంలో జరుగుతున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అభిభాషించారు.

ఇక్కడ లక్షమందికి పైగా హాజరైన ఒక బ్రహ్మాండమైన జనహర్షధ్వనుల మధ్య మాట్లాడుతూ ఆయన పైవిధంగా అభివర్ణించారు.

అనేక తరాలుగా కూడా వేలాది సంవత్సరాల దీర్ఘకాలం ఇంతటి మహత్తర పథకం ఎన్నడూ జరగలేదని ఆయన అన్నారు

దేశంలో ఒక నూతన వ్యవస్థను స్థాపించడానికి సజలంగా నేను సమ్ముఖీనుడ్నై కృషి సల్పుతానని ప్రధాని ఉద్ఘాటించారు.

హైదరాబాద్, జనవరి 22

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యమ్. సత్యంరాజు రిపబ్లిక్ దినోత్సవమైన ఉదయం 7-30 గంటలకు గాంధీఎవెన్యూలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

పాక్ సరిహద్దులలో ఇండియా సేనల సమీకరణ

కరాచీ పత్రికల వార్తలు

సత్యదూరమైనవనిఇండియాఖండన

న్యూఢిల్లీ జనవరి 22

పాక్ సరిహద్దులలో ఇండియా పెద్ద ఎత్తున సేనలు సమీకరిస్తున్నదని ఏదేదో వాకిస్తూనే వతికలు ప్రచురిస్తున్న వార్తలు ఆధార రహితమైనవని కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ ఆవార్తలను ఖండించారు.

ఫ్రెంచి విదేశాంగ శాఖ భవనంలో బాంబు పేలుడు

పారిస్, జనవరి 22

ఫ్రెంచి విదేశాంగ శాఖ కార్యాలయం ఆవరణలో నేడు ఒక బాంబు పేలింది. బాంబు ప్రేలుడులో ఒకరు మరణించినట్లు ప్రమాదకర వార్తలు తెలుస్తున్నవి.

లండన్, జనవరి 22

లండన్‌లో విమాన ఒక మురికి వాడలో జరిగిన అగ్నిప్రమాద ఫలితంగా అనేక గృహాలు దగ్ధమై వేలాది మంది ప్రజలు నిరాశ్రయులైనట్లు పోలీసులు నేడు తెలియజేశారు.



ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ఇటీవల నగరంలో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం సందర్శించిన సందర్భంలో చిన్న సైజు ట్రైయిన్‌పై విహరించినప్పటి దృశ్యం.

శాంతియుతంగా ఇరియన్ సమస్య పరిష్కారమే మా అభిమతం

ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్ణో ఉద్ఘాటన

న్యూగినీపై పెత్తనం కొనసాగించే తలంపు లేదని డచ్ మంత్రి ప్రకటన

జకార్తా జనవరి 22

గత సోమవారంనాటి నౌకాదళాల సంఘర్షణతో ప్రమేయం లేకుండా ఇరియన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలనే ఇండోనీషియా కాంక్షిస్తున్నదని అధ్యక్షుడు సుకర్ణో నేడిక్కడ ప్రకటించారు

"న్యూగినీలోనే (ఇరియన్) ఉండిపోవాలని మేము ప్రయత్నించటం లేదు. ఇండోనీషియాతో సంప్రదింపులకు హాలెండ్ సిద్ధంగా ఉన్నదని డచ్ ప్రభుత్వ న్యూగినీ వ్యవహారాల మంత్రి నేడు హాలెండ్‌లో ప్రకటించారు.

ఇండోనీషియా రాజధాని జకార్తాలోని "మర్దేకా" (స్వాతంత్ర్యం) సౌధంలో వైమానికదళ ప్రధానాధికారిగా ఓమార్ దాని ఎదుట స్వీకారోత్సవం సందర్భంగా వార్తా సంస్థకు మకర్ణో పై విధంగా అన్నారు. పశ్చిమ ఇరియన్ (న్యూగినీ) ఇండోనీషియా సార్వభౌమాధికారం త్రిందకు వచ్చే వరకూ ఆయుధాలు మాత్రమే మాకు చివరి మార్గం అన్నారు. సంప్రదింపుల ద్వారా ప్రత్యేక పరిష్కారం చేసుకోవటానికి కృషి చేయాలని తాను సర్వసన్నద్ధంగా ఉన్నానని సైనిక దళాలకు సుకర్ణో ఉత్తర్వు జారీ చేసారు. ఇరియన్ విషయం మన నేడు జాతీయ పరిస్థితి సహకరించకపోతే సైనికదళాలతో సహకరించకపోతే సైనికదళాల

పంచాంగం

మంగళవారం
23-1-1962

శ్రీ నల సంవత్సర పుష్యబహుళ తదియ నక్షత్రం మఘ రాత్రి 12 54 వరకు వర్జ్యం తెల్లవారు 11 44 మొదలు 1 12 వరకు దుర్ముహూర్తం రాత్రి 12 55 కు ప్రారంభం.

నేతాజీ జన్మదినం

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు మంచి వస్త్రములు మంచి నూనెదినుసులు మంచి మిర్చి తేజి ధాన్యాలు అనుకూలించి మంచి.

రైతులకు :- వరుసుల ధాన్యాలు కొనుటకు అమ్మటకు కోతలకు చిట్లు నాటుటకు విత్తనములు ఏర్పాటు చేయుటకు మంచి.

మంచిచెడ్డలు :- వంట గ్యాసుకీయాలు ఇన్స్యూరెన్సు వసూలకు, వివాద పరిష్కారాలకు, రుణదాతలకు, గవర్నమెంటుతో సంబంధించిన పనులకు, కరెస్పాండెంటుకు, యంత్రములు కొనుటకు అమ్మటకు, కాసులు దాచుటచేయుటకు మంచిది.

అదృష్ట సంఖ్యలు :- 9.0.5

ఆంధ్ర భూమి

మంగళవారం జనవరి 23, 1962

ఎన్నికల ప్రచారంలోని ఆర్థిక, రాజకీయాంశాలు

మారుమూల గ్రామం నుండి

భారత రాజధాని న్యూఢిల్లీ స్థాయివరకూ ఎన్నికల ప్రచారానికి అంకురార్పణ జరిగింది. అనేక సమస్యలు చర్చావేదికపైకి వస్తున్నవి. ఆయా అంశాలను విపులీకరించి ప్రజలకు నచ్చచెప్పే విధానం చేతకాక దంభమైన స్వోత్కర్షలోకి దిగి గట్టిగా అరిచే రాజకీయవాదుల నుండి (వీరిలో రాష్ట్రస్థాయి నాయకులు సైతం కొందరున్నారు) వైదేశిక విధానాన్ని నూతన దృక్పథంలో చూపిస్తున్న ప్రధాని నెహ్రూవరకూ అన్ని అంతస్తుల నాయకులూ వడుం బిగించి రంగంలోకి దిగారు.

సంక్లిష్టమయిన ఆర్థిక సమస్యలు అంతగా చర్చలోకి రావడం లేదు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ఆర్థికవిధానం దేశాన్ని దివాలాతీయిస్తున్నదనీ ప్రచారం చేస్తున్న స్వతంత్ర పార్టీ వారికీ, ఆర్థిక విధానంపై స్పష్టమైన అభిప్రాయాలున్నవి. అవి ఎంతవరకూ ప్రజలను ఆకర్షిస్తాయన్నది వేరే సంగతి. కమ్యూనిస్టు పార్టీవారి ఆర్థిక విధానం నేలకూ నింగికీ ముడివేసే రీతిలో ఉంటుంది. ఆర్థిక సమస్యలపై వారికీ కాంగ్రెస్ పార్టీ ప్రచారానికీ పెద్దగా వ్యత్యాసం లేదు. అధికారపార్టీ మాటలతో పొద్దు పుచ్చుతున్నదే గాని పనులు చేయడం లేదనేదే కమ్యూనిస్టుల ఆరోపణ పైకి పేదలపట్ల జాలి చూపిస్తూ ఆచరణలో ధనిక వర్గాలకు కాంగ్రెస్ తోడ్పడుతున్నదని కమ్యూనిస్టుల నిరూపణాయత్నం.

తక్కిన రాజకీయ పార్టీల ఆర్థిక విధాన ప్రకటనలన్నీ అయోమయం వారేమంటున్నారో వారికే తెలియదు.

కాంగ్రెస్ పార్టీ నాయకులలో అత్యధిక భాగం ఆర్థిక, రాజకీయ, సాంఘికాది సమస్త సమస్యలను కలగాపులగంచేసే శాఖా చంక్రమణ న్యాయాన్ని ఉపన్యాసాలలో అనుసరిస్తున్నారు పంచవర్ష ప్రణాళికలు సోషలిజమ్, వగైరా పదాలను విరివిగా వాడుతారు గాని అన్నీ గజిబిజియైన కలగూరగంప భావాలు అగ్రనాయకులు ఏవో ప్రసంగాలు చెస్తూంటే, వాటినే ఛోటా నాయకులు చిలక పలుకులవలె వల్లిస్తున్నారు. అత్యధికులకు సహేతుకమైన వైజ్ఞానిక దృష్టిగాని అధ్యయనం గాని లేదు. ఎన్నికల సమయంలో ప్రజలు వేయబోయే ప్రశ్నలకు కొన్ని నమూనా జవాబులు తయారుచేసి ఒక పుస్తకాన్ని ఆమధ్య అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ప్రచురించింది. దాని ఉనికి కూడా చాలామంది కాంగ్రెస్ వారికి తెలిసినట్లు లేదు

మిగిలినవి కొన్ని రాజకీయ సమస్యలు అవైనా జాతీయమైనవి కావు. వైదేశిక విధానానికి సంబంధించినవి. అనగా చైనా పాకిస్తాన్ దురాక్రమణ సమస్యలు. గోవా విషయంలో ప్రభుత్వ చర్యను ఖండించిన స్వతంత్రపార్టీ. బలప్రయోగం వల్ల ఇండియా సైనికస్థాయి పడిపోయిందని అంగలార్చుతున్న పార్టీ, చైనా దురాక్రమణ దగ్గరకు వచ్చేసరికి మాత్రం ఎక్కడలేని అర్భాటమూ చేస్తున్నది చైనా దురాక్రమణను తిప్పికొట్టడమే తొలిగిందా లంటున్నటి ఎలాగ? హింసవల్లనా? అహింసవల్లనా?- ఆ విషయాన్ని స్పష్టంచేయదు ప్రజాదృష్టిని. ఉద్వేగాలను త్వరితంగా ఆకర్షించే అంశాన్ని ఎన్నికల ప్రచారంలో గట్టిగా ఎందుకు వాడుకోకూడదు?— అదీ స్వతంత్రపార్టీ అవకాశవాదం

అయితేనేంగాక స్వతంత్ర పార్టీ వారి ప్రచారార్భాటం చాలా వరకూ పనిచేసింది ప్రధాని నెహ్రూపై దాని ప్రభావం పడింది చైనా దురాక్రమణపై మొన్న మొన్నటి వరకూ ఒక రకంగా వర్షించిన నెహ్రూ, యిటీవల తన ధోరణిని పూర్తిగా మార్చివేయడం గమనించ దగినది. తప్పనిసరైతే బలప్రయోగానికి సైతం వెనుదీయమని యీ మధ్య ఆయన పదే పదే ఉద్ఘాటించడం చూస్తూంటే, ఎన్నికల ప్రచార మహాత్మ్యం ఎంతఘనమైనదో తెలుస్తుంది.

అయితే యిప్పుడు మనం చేరుకున్న ప్రజాస్వామ్య పరిణామంలో, స్పష్టమైన విధానాలు, ప్రణాళికల మనుసరించి ప్రజలు ఆయాపార్టీలకు వోట్లువేసే పరిణతి ఘట్టం యింకా రాలేదు. పైకొడుగు ప్రజాస్వామ్యానిదైనా అంతర్యం యింకా ప్యూడల్ విధానానిదే. అధికారపార్టీకి సహజంగా ఎక్కువ పలుకుబడి ఉంటుంది. అదొక్కటే కాక, ఆయా వ్యక్తుల స్థానిక ప్రాబల్యం, స్థానికపరిస్థితులూ, కుల, మత, వర్గ ప్రోద్బలాలూ- వీటి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. స్పర్థలూ కావే షాలు ప్రోత్సాహాలుంటాయి

ఏ నియోజక వర్గంలో ఏ అభ్యర్థి గెలవడానికి అవకాశమున్నదో, అంచనా కట్టడానికి తోడ్పడే జంత్రి వేరే ఉన్నది దానిలోని కొలమానాలు ప్రత్యేకమైనవి. అవి పుస్తకాలలోని ప్రజాస్వామ్య సూత్రాలకు సంబంధించినవి కావు. వాస్తవిక సంఘ పరిస్థితులకు, వ్యక్తుల, మురాల యథార్థ ప్రవర్తనా రీతులకూ సంబంధించినవి. ఒక నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి గెలిచాడంటే, ఆ ప్రజలు ప్రణాళికలను వ్యతిరేకిస్తున్నారని కాదు ఏ అభ్యర్థి జయాపజయాల సంగతి నాఅంతే

ప్రపంచంలోకెల్లా మనది "పెద్ద" ప్రజాస్వామ్యం రేపటి ఎన్నికలలో మనవోటర్ల సంఖ్య 21 కోట్లట. అమెరికా జనాభా అంతా కలసి దాదాపు 18కోట్లు అనగా మొత్తం అమెరికా జనాభాకన్న మనవోటర్లసంఖ్య ఎక్కువన్నమాట

కాని మన ఎన్నికలలో, విధానాలకన్న వ్యక్తులు ఎక్కువ ప్రాముఖ్యం వహిస్తారు గుణాత్మకంగా మన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిణతి చెందలేదు. అందుకే వివిధ రాజకీయ పార్టీల ప్రచార ధోరణులలో "శబ్దం" తప్ప "కాంతి" గోచరించడం లేదు.

1962 ఎన్నికలు :

గుర్తింపు పద్ధతి ఓటింగ్ విధానం

దాదాపు 20 లక్షల బాలట్ పెట్టెల అవసరం యిప్పుడు లేకపోయింది. ఎన్నికల కమీషను "టీ త్వరలోనే వేలం వేస్తుంది ఆ బాలట్ పెట్టెలను భద్రపరచడ, ఒకచోటి నుంచి మరొకచోటికి రవాణా చేయడం భారమైన సమస్యకాబట్టి ఆ పెట్టెల బెడద తప్పడమే మంచిది.

ఇప్పటి ఓటరు 21 కోట్ల మంది. ఓట్లు పోలింగ్‌కు 5 లక్షల బాలట్ పెట్టెలు మాత్రమే సరిపోతాయి. ఒక్కొక్క అభ్యర్థికి ప్రత్యేకంగా ఒక్కొక్క బాలట్ పెట్టెను కేటాయించి, దానిపై ఆ అభ్యర్థి పేర్లన్ని వ్రాస్తే ఎన్నికకు వ్యక్తి చెప్పాలు ఇప్పుడు ప్రతీ పోలింగు కేంద్రంలోనూ ఒక్కో బాలట్ పెట్టె మాత్రమే వుంటుంది. ఓటర్లు తాము ఏ అభ్యర్థికి ఓటు వేయవలచుకున్నా ఆ బాలట్ పత్రంమీద ఆ అభ్యర్థి చిహ్నానికెదురుగా గుర్తుపెట్టి ఆ బాలట్ పత్రాన్ని ఆ పెట్టెలో వేయాలి. లోకసభల అభ్యర్థుల ఓట్లూ శాసనసభ అభ్యర్థుల ఓట్లూ కూడా అందులోనే వేయాలి.

గుర్తింపు పద్ధతి

ఇప్పుడు ప్రవేశపెట్టిన గుర్తింపు పద్ధతిలో బాలట్ పత్రంపైనే తాను ఎవరికి ఓటు చేస్తున్నారో తెలియజేయాలి. బాలట్ పత్రంపై పోటీలోనే అందరు అభ్యర్థుల పేర్లూ, వారికెదురుగా వారికి కేటాయించిన చిహ్నాలు ప్రతిక్రియలు వుంటాయి. బాలట్ పెట్టెను పోలింగు కంపార్టుమెంటు లోపల గాక ప్రిసైడింగు ఆఫీసరు సమక్షంలో పోలింగు కేంద్రంలో వున్న పోలింగు ఏజెంట్లూ- తదితర వ్యక్తులకు కనిపించేటట్లుగానే వేయుచున్నారు.

ఓటరు తాను ఏ అభ్యర్థికి ఓటు చేయదలచుకున్నాడో, ఆ అభ్యర్థి చిహ్నానికెదురుగుండా గుర్తు పెట్టడానికి మాత్రమే పోలింగు కంపార్ట్‌మెంటులోకి వెడతారు. ఒక్కొక్క పోలింగు కేంద్రంలో రెండుగానీ అంతకంటే ఎక్కువగానీ పోలింగు కంపార్ట్‌మెంటులుంటాయి, గుర్తు పెట్టేందుకు ఒక రబ్బరు స్టాంపును యిస్తారు. తన అభ్యర్థి చిహ్నంపైగానీ, దానికి సమీపానగానీ గుర్తు పెట్టిన అనంతరం, బాలట్ పత్రాన్ని మడిచి పోలింగు కంపార్ట్‌మెంటు బయటకువచ్చి, అక్కడ అందరికీ కనిపించేటట్లుగా వున్న ఉన్నపెట్టి బాలట్ పెట్టెలో ఆ మడచిన బాలట్ పత్రాన్ని ఓటరు వేస్తాడు.

కొత్త పద్ధతి ప్రయోజనాలు

ఈ కొత్త పద్ధతివల్ల చాలా లాభాలున్నాయి మొట్టమొదటిదేమంటే, మనదాదాపు 20 లక్షల బాలట్ [illegible]లో విడ ప్రాంతాలకు పంపిణీచేసే బాధ తప్పింది.

రెండవది, బాలట్ పెట్టెలో ఓట్లను తారుమారు చేయవచ్చునన్న అవకాశమేమీ అనమయానికి తావులేకుండా పోయింది. ఈ విధంగా చేయడం సాధ్యమేనని ఎవరూ బుజువుచేయలేక పోయినా, ఒక బాలట్ పెట్టెలోంచి మరొక బాలట్ పెట్టెలోకి బాలట్ పత్రాలను బదిలీ చేయవచ్చునన్న ఆరోపణ మాత్రంవుంది

మూడవ లాభమేమిటంటే, ఓటరు తన బాలట్ పత్రాన్ని రహస్యంగా బయటకు తీసుకుపోయి లాభానికి అమ్మకునేందుకు అవకాశంలేదు, గత ఎన్నికలలో, నగర ప్రాంతాలలోనేమి, గ్రామ ప్రాంతాలలోనేమి యిట్టివి కొన్నసంఘటనలు జరిగాయి,

1918 దోనే సూచన

విశాఖపట్నం, గత ఎన్నికలకు ముందే, ఎన్నికల కమిషను గుర్తింపు పద్ధతి ఓటింగును ప్రవేశపెడే విషయాన్ని గురించి తలిపి భారత రాజకీయ పార్టీలతో చర్చించింది. వాటి భారతీయ పార్టీలలో మూడు పార్టీలు యీ మార్పును వ్యతిరేకించాయి అయితే, తన ఎన్నికలలో యీ పద్ధతిని ప్రయోగించి చూడవలసిందనీ సూచించాయి అందువల్ల ఎన్నికల కమిషను రెండవ ఎన్నికలు పూర్తి అయే వరకూ ఊరుకొంది. రెండవ ఎన్నికలు పూర్తిఅయిన తరువాత, ఎన్నికల కమిషను గుర్తింపు పద్ధతి ఓటింగును ప్రవేశపెడే పథకాన్ని, యాపాదించింది. ప్రజాప్రాతినిధ్య (ఎన్నికల నిర్వహణ, ఎన్నికల పిటిషను) నియమాలకి (1956) విభిందు కనుగుణంగా సవరించారు.

ఆ తరువాత జరిగిన ఉపఎన్నికలలోనూ కేరళ, ఒరిస్సాలలో జరిగిన మధ్యంతర ఎన్నికలలోనూ గుర్తింపు పద్ధతి ఓటింగును ప్రవేశపెట్టారు. ఈ ప్రయోగం ఎంత జయప్రదమైందంటే, ఎలక్షను కమిషను మూడవ ఎన్నికల సన్నాహాలను గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించినప్పుడు రింతా ఏకగ్రీవంగా యీ పద్ధతినే కోరారు.

పంజాబులో తొలి ప్రయోగం.

పంజాబులో ఒక ఉప ఎన్నికలో తొలిసారిగా యీ పద్ధతిని ప్రయోగించినప్పుడు దుర్బలమైన ఓట్ల సంఖ్య చాలా ఎక్కువగా పుడ మొత్తంలో చెల్లని ఓటుసంఖ్యలో 11 శాతం ఓట్లు నిరర్థకమయ్యాయి. ఇదంతా అదుపు తప్పిందు లేకపోయినా, కారణమేమ పు దవచ్చు, కాని రెండు అత్యధికట్ల సంఖ్యలో జాత్యాకలలో తగ్గింది.

వెనుకబడిన ప్రాంతంలోనూ, లేదా ద్వితీయ నియోజకవర్గంలో కూడా యీ పద్ధతి జయప్రదంగా నడిచింది దాదాపు 18 శాతం ఓటర్లు నిరక్షరాస్యులూ. వెనుకబడినవారూ అయిన బిహార్ (బీహారు) నియోజకవర్గంలో రద్దయిన బాలట్ పత్రాలు నిన్నత్తి దాదాపు 8.6 శాతం మాత్రమే. పోలింగు సిబ్బందికి ఓటర్లకూ యిచ్చిన తర్ఫీదునుబట్టి, రద్దు అయిన ఓట్ల శాతం వుండూ వచ్చింది.

ఆ తరువాత, ఎన్నికల సిబ్బందిఅయితే నేం ఓటర్లయితేనేం చాలా అనుభవం గడించారు. పాతపద్ధతిలోని యిబ్బందులేమీ కొత్త పద్ధతిలో లేవు. నిరక్షరాస్యులైన ఓటర్ల సౌకర్యార్థం అభ్యర్థుల చిహ్నాలను కూడా ప్రదర్శిస్తున్నారు. అయితే ఆ ప్రశ్న బాలట్ పెట్టలపైన కాదు. బాలట్ పత్రాలపైనే ఉంటుంది.

ముషీరాబాద్‌లో సైకిళ్ళపై కమ్యూనిస్టుల ఊరేగింపు

హైదరాబాద్, జనవరి 22

ముషీరాబాద్ నియోజక వర్గం నుంచి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ఓటరుపేర్లు సుమారు 2500 మంది సైకిళ్ళపై ఊరేగింపు జరిపారు.

శ్రీయుతులు బిఎస్ రామమోహనరావు, అపోలో కార్తీక్, సత్యనారాయణరెడ్డి ఈ ఊరేగింపుకు నాయకత్వం వహించారు

ఆనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు సత్యనారాయణరెడ్డి, మీర్జాపవి వర్షించగించారు.

ఆంధ్రనాటక కళా పరిషత్తు పోటీల ఫలితాలు

ఏలూరు, జనవరి 22

ఇటీవల గుడివాడలో ఆంధ్రనాటక కళా పరిషత్తు నిర్వహించిన నాటక పోటీలలో శ్రీ కొడూరు పాటి రామారావు వ్రాసిన "రంగస్థలం" అను నాటకం ప్రథమ బహుమతి లభించింది. అవ్వలమ్మ పాత్ర నిర్వహించిన శ్రీమతి చంద్రకళ ఉత్తమ బహుమతి పొందారు. రంగయ్య పాత్ర ధరించిన శ్రీ పృథ్వీ గంగాధరరావు ఉత్తమ హాస్యనటుడుగా బహుమతి పొందారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ లింగమర్తి శ్రీరామప్రసాద్ గారు అధ్యక్షత వహించారు.

సభా కార్యక్రమ శ్రీ కోడాడ నరసింహారావు ఈ ఉత్సవానికి ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీయుతులు నోరి రామశర్మ, నోరి సుబ్బారావు తూము వెంకటేశ్వరరావు, నరసింహారావు గంగాధరరావు మొదలైన కృష్ణాపు. శ్రీ మతి చంద్రకళ ప్రసంగించారు

తదనంతరం శ్రీ రామప్రసాద్ నటీనటుల గౌరవార్థ తేనీటి విందు చేశారు.

(స్వ. వి)

జిల్లాలలో నామినేషన్ల వివరాలు

పశ్చిమ గోదావరి జిల్లా

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జనవరి 21

పశ్చిమగోదావరి జిల్లాలో ఆయా నియోజకవర్గాలలో క్రింద పేర్కొన్న వ్యక్తులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు (వారి పేరు పేర్కొనని వారంతా స్వతంత్రులు).

చింతలపూడి

ఆర్. ఏమపాదం (కాంగ్రెస్), నేతం పోతరాజు టి. ముపలయ్య, కోంపల్లి సత్యారావు (కమ్యూనిస్టు). సముద్రపు వెంకటదాస్ రావుడు వెంకయ్య, వెలమర్తి శిభామణి.

దెందులూరు

గారపాటి చినకనకయ్య (కాంగ్రెస్), మొబలవర్తి రామమోహనరావు, కొమ్మా రెడ్డి వెంకట్రామయ్య, కొండలి వెంకటేశ్వరరావు కొమ్మా రెడ్డి నరేంద్రనాథ్ శ్రీ కృష్ణబాబు

ఏలూరు

ఆతులూరు సర్వేశ్వరరావు (కమ్యూనిస్టు) వెంకటేశ్వరరావు (జనసంఘం) వలవర్తి పట్టాభి సీతారామయ్య, పూడి అప్పలస్వామి (కమ్యూనిస్టు డమ్మీ) శీర్ల బ్రహ్మయ్య (కాంగ్రెస్, పెమ్మరాజు సుబ్బారావు (ప్రజాపార్టీ) కొమ్మా రెడి మార్యనారాయణ స్వతంత్రపార్టీ) వి సామ్యులి

పెంటపాడు

శ్రీ చింతలపాటి సీతారామ చంద్రి వరప్రసాదమూర్తిరాజు (కాంగ్రెస్) శ్రీ కోడె వెంకటరావు, శ్రీమతి ప్రతి, మజేమ్మ, శ్రీ కడియాల సీతారామయ్య, శ్రీ మొబవల్లి రామచంద్రుడు, తాడేపల్లిగూడెం

తాడేపల్లి గూడెం

శ్రీ ఆలూరి కృష్ణారావు (కాంగ్రెస్) శ్రీ వట్టి బంగారయ్య, (కాంగ్రెస్ డెమ్మీ) శ్రీ వల్లి రాజారావు (స్వతంత్రపార్టీ), శ్రీ గడా రంగనాయకులు, శ్రీ చెమ్మా రెడ్డి వెంకట కృష్ణమూర్తి

నరసాపురం పార్లమెంటు స్థానం,

శ్రీ ఉద్దరాజు రామం (కమ్యూనిస్టు) శ్రీ దాట్ల బలరామరాజు (కాంగ్రెస్), శ్రీ దేవగుప్తపు పుల్లయ్య (కాంగ్రెస్), మందలపర్తి వెంకట నారాయణ రావు (కమ్యూనిస్టు). మేకల రంగయ్య స్వతంత్ర పార్టీ).

తణుకు.

తణుకు ఇండ్రయ్య విడదవోలు మృత్యుంజయరావు (కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థి) ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ (కాంగ్రెస్)

అతిలి

దాట్ల సూర్యనారాయణరాజు (కమ్యూనిస్టు) బోజం కృష్ణమూర్తి (కమ్యూనిస్టు డెమ్మీ) వీరవరి వెంకట కనకరత్నం (కాంగ్రెస్) వడ్డి పద్మరాజు (ప్రజాపార్టీ)

పెనుగొండ

శ్రీ కోటిపల్లి అప్పన్న (కమ్యూనిస్టు డెమ్మీ) శ్రీ జన్నాది లక్ష్మయ్యనాయుడు (కాంగ్రెస్) శ్రీ వెంకటా సత్యనారాయణ (కమ్యూనిస్టు)

ఏలూరు పార్లమెంటు స్థానం

మహారాణి పేదకుమారి (కాంగ్రెస్) శ్రీమతి వీరమాచనేని విమలాదేవి (కమ్యూనిస్టు) శ్రీ కొమ్మా రెడ్డి అయ్యలాదరి (స్వతంత్రపార్టీ)

నిజామాబాదు జిల్లా

వారమెట్టు - హెచ్. సి. హెడా (కాంగ్రెస్). శ్రీమతి సూర్యదేవి రాజ్యలక్ష్మీదేవి (స్వతంత్ర పార్టీ) యమ్ నారాయణ రెడ్డి, చిలకలపూడి వెంకట్రాష్ట్రరావు. యమ్ నరసగోపాల్ రెడ్డి. యస్. బి. గిరి (స్వతంత్రులు)

అసెంబ్లీ స్థానాలు

నిజామాబాద్ :- దేవర్ హాస్పేన్ (కాంగ్రెస్) కె. శేషాచారి (స్వతంత్ర పార్టీ) హరినారాయణ్ (స్వతంత్ర).

ఆర్మూర్

రంగారెడ్డి (కాం) మనోహర్ రెడ్డి; జి. పదమాదవ్ రెడ్డి (స్వతంత్రులు).

బాలకొండ

జి. రాజారాం (కాం) వరపారెడ్డి (కమ్యూనిస్టు, వరిగెల హనుమంతు; కె శ్రీధరారెడ్డి రాజేశ్వర్ గౌడ్ జమీరుర్ రహిమాన్ (స్వతంత్రులు)

కామారెడ్డి

వెంకట రామారెడ్డి (కాం) నరిసాగౌడ్, కె. నారాయణ్, శంకరయ్య, రామవరెడ్డి

యెల్లారెడ్డి అసెంబ్లీ

పద్మాక్షి (కాం) ఈశ్వరీ బాయి (ప్రజాపార్టీ)

జుక్కల్

రమునాథ్ తమినార్ (కాం) వి, వెంకటేశ్వరావు, మానికేశ్వరావు, భీమరావు (స్వతంత్రులు).

బోధన్

కె. వి. రెడ్డి (కాం) యం. రంగోపాల్ రెడ్డి, యస్. బి గిరి, రెణుకాదాస్ రావు (స్వతంత్రులు).

బాన్సువాడ

బి. శ్రీనివాస్ రెడ్డి (కాం) యస్. రాజయ్య. యస్. లింగయ్య, బాలాజీ బడిశెలార్, రాంరెడ్డి, శ్రీ నివాస్ రావు (స్వతంత్రులు) బసవయ్య (స్వతంత్రపార్టీ)

రాజమండ్రి

డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు (ప్రజాపార్టీ), జి. యస్. బాలాజీదాస్ (కమ్యూనిస్టు).

బూరుగుపూడి

కొమ్మా అప్పారావు (స్వతంత్రుడు).

కొరుకొండ

యమ్ వి శాస్త్రి (స్వతంత్రుడు) కోనుపు రామచంద్రరావు (కాం) బొంత తమ్మారావు (కమ్యూనిస్టు)

కనపర్తి

దేశబత్తుల రెడ్డి (స్వతంత్రుడు).

విశాఖపట్నం

ఏ.పి. బానోజీరావు, (కాంగ్రెస్) కె యస్. ఎ ఎన్. రాజు (జనసంఘం)

అనకాపల్లి

బి. అప్పారావు (కాంగ్రెస్) కే రామనాయుడు (స్వతంత్ర). వి. యస్ సాగర్ (జనసంఘ్)

కనితి

కందర్ల శ్రీరామమూర్తి (కాంగ్రెస్) యతి వాగయ్య (స్వతంత్ర).

బొడ్డాం

యల్. పటాలి రామయ్య (కాంగ్రెస్), పళాపతారమ్.

కావలిపార్లమెంటు

పోచిరాజు నాగభూషణరావు (జనసంఘం)

చేవెళ్ళ (రిజర్వులు)

యమ్ వి. రామారావు (కాంగ్రెస్), యస్. బి. సుక్‌లాల్. సిమ్కుమార్

పుయ్యూరు అసెంబ్లీ

కాకాని వెంకటరత్నం (కాంగ్రెస్), యలమంచిలి రామ మోహనరావు. పడుమోజు (రిజర్వుడు) గుంటూరు రాజు రామమూర్తి లంకపయ్య

మచిలీపట్టణం

నిమ్మగడ్డ గుప్తమూర్తి (ప్రజాపార్టీ), తుమ్మలపల్లి శ్రీరామమూర్తి (స్వతంత్ర). విస్సకోటి వెంకటస్వామి (కాంగ్రెస్).

గుంటూరు పార్లమెంటు

యస్ యస్ యార్లగడ్డ నరసింహారావు, యడవల్లి వెంకటేశ్వరరావు జి సుబ్బరామమూర్తి.

శ్రీపాద ప్రథమ వర్ధంతి

రాజమండ్రి సభలో పలువురి శ్రద్ధాంజలి

రాజమండ్రి, జనవరి 22

కీ॥ శే॥ కవిసార్వభౌమ, ఆస్థానకవి, బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి ప్రథమవర్ధంత్యుత్సవము ఇటీవల ఇక్కడ జరిగింది.

శ్రీ వీరేశలింగం పురమందిరంలో పండిత శ్రీ బల్లా గోపాలకృష్ణమూర్తిశాస్త్రి దీనికి అధ్యక్షత వహించారు

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి మహాశయ ప్రారంభోపన్యాసములో ఇలా అన్నారు

"దేశంలో మహాపురుషులు, మహాకవులు అరుదుగా జన్మిస్తారు. మహాపురుషులను, మహాకవులను గుర్తించి గౌరవించు అరుదుగా. పురాణ, కవి సార్వభౌములు ప్రపంచమూ ప్రశస్తి నొందినవారు మహనీయులు. ప్రపంచ మహాపురుషులలో కృష్ణమూర్తిశాస్త్రిగారు ఒకరు. దేశపరిధే మహాపురుషుడు, మహాపురుషుని దేశచరిత్ర ఆంధ్రదేశజీవితగతి సంస్కృతులను జక్కదిద్దిన, సనాతన ధర్మపరిరక్షణ పాలనే ఉన్నాయి, సాహిత్యంలో మహాకవి కావడం ఉండాలి, సాహిత్యరంగం ఉన్నవారే మహాకవి. ఆత్మశక్తిలో మహాకావ్యాలు ఆవిర్భవిస్తాయి; 'నా సృష్టికు కురుతేకావ్యం.' ఋషి అంటనవారే కావ్యాన్ని వ్రాస్తారు కవిత్వం ఉపాత్మమైందిగా ఉండాలి, ఇది అందరికీ అవసరమే. సత్యమే అందం, అందమే సత్యం అని మహాగ్రంథాల్లో ఉన్నది. కృష్ణమూర్తిశాస్త్రిగారు వైదిక వాఙ్మయాన్ని సమగ్రంగా ఆకళింపు చేసారు. తమ జీవితాన్ని యజ్ఞవాటికగా చేసుకొనిన వారు శాస్త్రిగారు, సంగీత సాహిత్య నృత్యాలలో విశేష కృషిచేయాలి, శాస్త్రిగారి వచనశైలి కృతులలో ద్యోతకమవుతుంది. మహాభారతంలో పోల్చగల గ్రంథం ప్రపంచములో మరేదీ లేదు. ప్రపంచాన్ని శాసించువారు మహాకవులు. అద్భుతమైన పరివర్తనం కవులవల్లనే జరగాలి, ప్రాచీన సంప్రదాయాన్ని దృష్టిలో నుంచుకొని శాస్త్రిగారు గ్రంథాలు వ్రాశారు"

శ్రీయుతులు అవధానరాల కామరాజు వేటుకూరి, వేదోలు సిద్ధాంతబ్రహ్మం, రామేన ఆదినారాయణ. కోగంటి దుర్గాప్రసాదరావు, మొక్కపాటి కృష్ణమూర్తి గారలు సంగిస్తూ మహత్తర శక్తివల్ల శాస్త్రిగారు అనేక గ్రంథాలు వ్రాశారనీ వారి రచనల సమ్మిళితమే ప్రపంచంలోకి తేరిపోసి అన్నారు. బూగ్గా పానయ్యశాస్త్రి వందన సమర్పణ చేశారు.

యీ రోజుల కార్యక్రమంలో రెండవ రోజు సభకు శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షత వహించారు. డాక్టరు శ్రీ సి. కనకరాజు పరమ ప్రారంభిస్తూ శాస్త్రిగారు వంశస్థాపకులు ఇన్ని గ్రంథాలు వ్రాసినవారు కావడం తెలుగువారిని పొందిన వాడకాని ఎవరూ కనబడరన్నారు.

శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి చిటపర వ్రాసిన పద్యములు మరీ గొప్పగా వున్నవనీ, వారికిరి క్రమంగా పెరిగి పోయిందనీ, చిన్నప్పుడు వ్రాసిన పద్యానికంటె పెద్దతనంలో వ్రాసినవి చాలా బాగున్నాయనీ, మరుత్తరాట్చరిత్రలో కొత్తరసాయినదనీ అధ్యక్షులు ప్రసంగించారు.

శ్రీమతి ఆదూరి దాసరమ్మ, కళా నిపుణుడు నారాయణమూర్తి, వజ్రపేయాజులు బ్రహ్మశాస్త్రి, రామేన ఆదినారాయణ కోగంటి దుర్గాప్రసాదరావు, శాస్త్రిగారు ధర్మానికి భిన్నంగా ఏ గ్రంథమును వ్రాయలేదన్నారు. ఆ అద్దానికి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

స్వర్గీయ వి శతజయంత్యుత్సవం సమంగా జరిపించాలనీ, వారిస్మారకంగా ఇటీవలి ప్రచురించాలనీ వారి శతజయంతి నాటికి వారి చిత్రముతో తపాలా కళ్ళను ముద్రణ వేయించాలని కోరుతూ తీర్మానించారు,

రావెలలో గ్రంథాలయ సభ

గుంటూరు, జనవరి 22

రావెల గ్రామంలో గుంటూరు తాలూకా గ్రంథాలయసభ శ్రీశాస్త్రి ఎడికలపూడి అప్పయ్య అధ్యక్షతన జరిగింది.

గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ చుండూరి అప్పారావు నివేదిక చదివారు. ఈ సంఘ స్థాపన జరిగిన నాటినుండి నేటివరకు జరిగిన కార్యకలాపాలను వివరించారు. శ్రీ యుతులు ప్రేమమల్లు లక్ష్మయ్య గుప్త విద్వాన్ గోగినేని కనకయ్య సభలో ఉపన్యసించారు.

ఆంధ్రోదయ గ్రంథాలయ వార్షికోత్సవం కూడా జరిగింది. శ్రీ గుడివాడి నరసింహారావు కార్యదర్శి నివేదిక జదివారు శ్రీ ఆచంట గోపాలకృష్ణమూర్తి ప్రసంగించారు.

గ్రంథాలయ పుస్తకాల పదర్శనం ఏర్పాటు చేయటం జరిగింది బుఖారా చెప్పారుంది.

(స్వ.వి.)

అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీ

నిజాం కాలేజిపై యూనివర్సిటీ జట్టు గెలుపు

వరంగల్, జనవరి 22

జనవరి 18వ తేదీన ఇక్కడ జరిగిన అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలలో నిజాం కళాశాల జట్టు ఉస్మానియా విశ్వవిద్యాలయ జట్టుపై గెలుపొందింది.

విజేతలు 15, 12, 15, 4, 15-6.

కొత్త స్కేళ్లపై ఉద్యోగులకు సంఘ సలహా

హైదరాబాద్ జనవరి 22

ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల కేంద్ర సంఘ కార్యవర్గ జనవరి 18 నాడు శ్రీ ఎన్ సురేంద్రనాథ్ అధ్యక్షతన సమావేశమై సవరించిన స్కేళ్ళు ఏయే ఉద్యోగులకైతే నిర్దిష్టమైన లాభాన్ని ఇస్తున్నాయో వారు కొత్త స్కేళ్ళను అప్లై చేసుకోవాలని సలహా ఇచ్చినది

కడపటి వార్తల మూలవేతనంలో కలిపివేసు ప్రత్యేక డాలు విన ప్రకటనను, అలాంటి స్పెషల్ తీర్మానాలను కూడ ఈ సమావేశంలో చర్చించారు.

తెలంగాణ ప్రాంతానికి చెందిన అవర్ డివిజన్ గుమాస్తాలలో తొలిగిన వేతనాలు (సర్కారు 105-170 స్కేలులో ఉన్నవారు) ఇప్పటికీ, 90-150 స్కేలుకు మార్చి అప్లై చేసుకోలేదని అ సరం లేదని పేర్కొన్నారు. 1961 వ సంవత్సరం నవంబరు 15 వ తేదీకి జారీ అయిన యం. ఎస్. నెం 428 ఆర్థిక శాఖ ఉత్తర్వులలో 14వ పేరాలో ప్రయోజనం ఉందనీ, అందువల్ల ఇంతవరకూ ఎట్టి లాభమూ ప

సమైక్య ప్రజాభిప్రాయానికి అనుగుణమైన చర్య దురాక్రమణకానేరదు

గోవాపై చర్యకు చాగ్లా సమర్థన

బొంబాయి, జనవరి 22

ప్రజలందరి సమైక్య అభిప్రాయానికి అనుగుణంగా జరిగిన ఒక చర్యకు 'దురాక్రమణ'గా చిత్రించడానికి వీలులేదని అంతర్జాతీయ కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ యం సి చాగ్లా నిన్నటి దినం గోవా చర్యపై పాశ్చాత్య విమర్శలను ఖండిస్తూ పేర్కొన్నారు.

ఇన్న ఇక్కడ, అంతర్జాతీయ స్నేహ పాఠక కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా పేర్కొన్నారు.

గోవాపై చర్య తీసుకోవడం సరికాదని బ్రిటన్ 'కానర్రాడ్' కలిగించడానికి కారణం, వలసలవల్ల బ్రిటన్ పాంప్రదాయానికి ఇతర రాజ్యాల పాంప్రదాయానికి లేదా ఉండడమేనని ఆయన పేర్కొన్నారు. బ్రిటన్ తన వలసలకు స్వాతంత్ర్యంగా అధికారం ఐదిరీచేసే విధానాన్ని అనుసరించినదని, కాని ఇతర రాజ్యాలు ఆ విధంగా కాదు లేదనీ ఆయన అన్నారు.

మెదక్ జిల్లాలో 52 మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

మెదక్, జనవరి 22

మెదక్ జిల్లాలో వివిధ నియోజక వర్గాలలో దిగిన పేర్కొన్న అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు పార్టీపేరు పేర్కొనవారు స్వతంత్ర అభ్యర్థులు.

మెదక్ పార్లమెంటరీ నియోజక వర్గం

పి. హనుమంతరావు (కాంగ్రెస్,) యస్ నరహరి గౌడ్, (స్వతంత్రపార్టీ) యమ్. జగన్నాథరెడ్డి ఆర్. వెంకట్రామారావు.

వికారాబాద్

(పార్లమెంటరీ నియోజకవర్గం) : శ్రీమతి సంగం లక్ష్మీబాయి (కాంగ్రెస్) రాములు (స్వతంత్రపార్టీ). బావు పు దేశపాండే.

అసెంబ్లీ నియోజక వర్గాలు-

సంగారెడ్డి

పి. రామచంద్రారెడ్డి (కాంగ్రెస్) కె. నారాయణరెడ్డి (కమ్యూనిస్టు) నారాయణరెడ్డి శంకరపల్లి, హనుమంతరెడ్డి

సదాశివపేట

(రిజర్వ్‌డ్) ఒ. రాజనరసింహ (కాంగ్రెస్) కిష్టయ్య. లక్ష్మణ్‌కుమార్, రామచంద్రయ్య, బి బాలయ్య, కె. అంతయ్య రేవల్లికన్.

నారాయణ్‌ఖేడ్

శేషాద్రి ఆప్పారావు (కాంగ్రెస్). యమ్ లక్ష్మారెడ్డి, దేశపాండే రామచంద్రరావు (స్వతంత్రపార్టీ)

మెదక్

ఆర్. మల్లికార్జునరావు (కాంగ్రెస్) శ్రీనివాస్ తెలిపి అవ దాకిరి (కమ్యూనిస్టు) యస్ కొండిలరెడ్డి జి గంగారెడ్డి, కె మున్నాబాయ్

రామాయంపేట

ఆర్. నరసింహారెడ్డి (కాంగ్రెస్). సత్యనారాయణ, పి బిట్రావు. టూమాడి బాలగుపల్లి బాలి రెడ్డి

అందోలు;

శ్రీమతి యస్. లక్ష్మీదేవి కాంగ్రెస్, బసవపాపయ్య, రామచంద్రారెడ్డి, మాణిక రెడ్డి.

నరసాపూర్;

జగన్నాథరావు (కాంగ్రెస్) కిరణ్ రెడ్డి. (కమ్యూనిస్టు), కె. పె కిరణ్ మోహన్ సిద్దిపేట;

పి సి. రాజేశ్వరరావు. (కాంగ్రెస్). సురేందర్ రెడ్డి. (కమ్యూనిస్టు). పోతోజ్వరావు.

గజ్వేల్

జి వెంకటస్వామి, (కాంగ్రెస్) దేవరాజ్ (కమ్యూనిస్టు). గోపాలం రామచంద్ర (స్వతంత్రవార్టీ). గి జ్వేదు వైద్యయ్య. టి. వీరస్వామి.

జహీరాబాద్:

బాగారెడ్డి (కాంగ్రెస్) రామారావు. (కమ్యూనిస్టు). అబ్దుల్ సుభాన్ (సోషలిస్టు) యమ్ ఆర్ పటేల్ రేకుమార్ రాంజీ (స్వతంత్ర సోషలిస్టు), లతీఫ్ సాబేగం (స్వతంత్ర వార్డు). నరసింహారెడ్డి, బాపూరావ్ దేశపాండే

దక్షిణ కొరియాలో సైనిక పాలన

వచ్చే ఏడాది వేసవికి స్వస్తి చెప్పగలమని జనరల్ పార్క్ వాగ్దానం

సోల్, జనవరి 22

వచ్చే ఏడాది వేసవి నాటికి దక్షిణ కొరియాలో సైనిక పాలనకు స్వస్తి చెప్పగలమని సుప్రీం కౌన్సిల్ చైర్మన్ జనరల్ పార్క్ చుంగ్‌హీ నేడు విడ్డ్‌గా వాగ్దానం చేశారు.

భద్రాచలం తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశం

భద్రాచలం, నవరి 22

ఈ నెల 19 వ తేదీన జరిగిన గ్రామోద్యోగుల సభ తీవ్ర నిరసనలతోను, కొంత మంది గ్రామ ముఖ్యులు సభనుండి బయటికి వెళ్ళడంతోను ముగిసింది.

సభలో గ్రామ కరణాలు మేస్త్రీలలో చూపబడిన కార్యకలాపాలపై యికను చివ్వ ర్తించేందుకును, గ్రామ ముఖ్యులను వారి పదవులనుండి పూర్తిగా ఈ నెల 26 వ తేదీనుండి విడ్కిమించేందుకును పెట్టిన తీర్మానంతో చాలా అలజడి జరిగింది. అనేక మంది గ్రామ ముఖ్యులు సభనుంచి నిరసనగా వెళ్ళిపోయారు.

ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామ కరణాలు భూమిని పంచి రైతులు సమాధానపరుచుకుంటూ ఉన్నారని గ్రామముఖ్యులు మీద పెట్టి వారిని పూర్తిగా విడ్కిమించేందుకు తీర్మానించడమైంది.

భద్రాచలం, మారూరు తాలూకాల గ్రామోద్యోగుల సభ యిచ్చిన వారి సంఘ అధ్యక్షుడు శ్రీ యం సీతారామారావు అధ్యక్షతన జరిగింది. దానిలో కేంద్ర సంఘం తీర్మానించినట్లు వారు పనుల నుండి విరమి చుకునే పరిస్థితులను గూర్చి చర్చ జరిగింది. సుమారు 70 మంది పట్టణ ప్రజలు వారైనారు. (స్వ.వి)

కాంగ్రెస్‌వాదుల పరోక్ష సాయం శుద్ధాబద్ధం

భద్రాచలంలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ సుందరరావు ప్రకటన

భద్రాచలం, జనవరి 22

కొందరు కాంగ్రెసు వదారులు తనను ప్రోత్సహించి, డబ్బుయిచ్చి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషను దాఖలు చేయించినట్లుగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని, భద్రాచలం నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న టి. జి. యన్. సుందరరావు తీవ్రంగా ఖండించారు.

ఆగి ఎవిత్రంగా పరిగణించబడి, భారతదేశానికి స్వరాజ్యం తీసుకొచ్చిన కాంగ్రెసు మహాసంస్థలోని కొందరు యీ విధంగా దుష్ప్రచారం చేయడం చాలా విచారకరమైన విషయమనీ కాంగ్రెసు మహాసంస్థకు దీని మూలంగా గొప్ప అపచారం చేస్తున్నారనీ, పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సుందరరావు అన్నారు. (స్వ. వి)

గోవాపై ఇండియా చర్యకు సమర్థన

పెలివిజనులో భారత రాయబారి గోష్ఠి

న్యూయార్క్, జనవరి 22

గోవాలో పోర్చుగీసు సంస్థానాలను అంతమొందించడానికై భారత దేశం జరిపిన చర్యను యావత్తు ప్రపంచం సమర్థించిందని అమెరికాలోని ఇండియా రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ వివరించారు అన్నారు.

పెలివిజన్ కార్యక్రమంలో మాట్లాడుతూ గోవా, దామన్‌లోని ప్రజలు భారత దేశానికి చెందిన వారేనని, అంటున్నప్పుడు ఈ చర్య దురాక్రమణ కాదని స్పష్టీకరించారు.

ఈ చర్య ద్వారా సమితి దురాక్రమణ వ్యతిరేక సిద్ధాంతాన్ని భారతదేశం ఉల్లంఘించినట్లేనా, అను ప్రశ్నకు సమాధానం చెప్పుటంలోను రిజర్వేషనులను ఉపయోగించుకోవటం వేయడ, దురాక్రమణ అవుతుంది" అని విదురు ప్రశ్నవేశారు.

క్యూబాపై చర్యల పరిశీలనకు అమెరికన్ రాజ్యాల సభ

వుంటాడిఎస్, ఉరుగ్వే, జనవరి 22

ఎత్తివేయ భూగోళార్థానికి చెందిన 21 దేశాల విదేశాంగ మంత్రులు నిన్నరాత్రి ఇక్కడ సమావేశం జరిపి రెవ్యూహాన్ సమావేశంలో క్యూబాపై తీసుకోదగు చర్యలు గురించి పరిశీలించడానికి అంగీకరించారు.

అమెరికా రాజ్యాల సంస్థ పరామర్శలను 24 గంటలపాటు వాయిదా వేయడానికి వారు అంగీకరించారు.

క్యూబా పైదర్శయాన్ని రెండు నెలల పాటు వాయిదా వేయించడానికి బ్రెజిల్ ఒక పథకం రూపొందిస్తున్నదని కొన్ని వార్తలవల్ల తెలుస్తున్నది.

కాశ్మీరు పట్ల పాక్ వైఖరి

సమితి సిఫార్సులకు విరుద్ధమైనదని అమెరికన్ బిడిపిల్లలకు శ్రీ బి కె నెహ్రూ వివరణ

వషింగ్టన్, జనవరి 22

ఐక్యరాజ్య సమితి కోరినవిధంగా, పాకిస్తాన్ సేనలు కాశ్మీరు నుంచి వైదొలగలేదని సమితి ఆదేశాన్ని ఎత్తిచూపినవని, అమెరికాలో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నేడు ఇక్కడ ఒక పెలివిజన్ కార్యక్రమంలో మాట్లాడుతూ వివరించారు. అమెరికాలో ఉన్నత పాఠశాలల విద్యార్థుల "కాన్ - టు - కాన్" పెలివిజన్ కార్యక్రమంలో కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా వివరించారు.

యుద్ధరహిత జరగకపోతే,, కాశ్మీర్ నుంచి పాక్ సేనలు వైదొలగి వెళ్ళాలని పాక్ సేనలు వైదొలగిన పిదప పాకిస్తాన్‌లో ప్రజాభిప్రాయం లేకుండా కశ్మీరు ప్రజల అభిప్రాయాన్ని నిర్ధారించుకోవలెనని సమితి చేసిన మూడు సిఫార్సులను పాకిస్తాన్ ఉల్లంఘించినదని ఆయన అన్నారు.

రాజధానిలో అమెరికన్ ఉద్యోగి భార్య ఆత్మహత్య

న్యూఢిల్లీ, జనవరి 22

అమెరికా సాంకేతిక సహకార సంస్థకు చెందిన ఒక ఉద్యోగి భార్య శ్రీమతి జీన్ మిల్ లెన్ మృతకళేవరం నేటి మధ్యాహ్నం ఆమె స్నానాలగదిలో కనుగొనబడింది. ఒక తుపాకి గుండువల్ల తగిలిన గాయం ఆమె శరీరం పైకనుపించింది.

శ్రీమతి మిల్‌లెన్ వయస్సు 44 సంవత్సరాలు. తనకు ఆరోగ్యం సరాగలేనందున ఆరోగ్యం బాగుండే ఆశ అంతరించిందనే తన జీవితాన్ని ముగించదలచినట్లు ఆమె రెండు ఉత్తరాలు వదిలిపెట్టింది.

ఆతదనంతర ఆమె స్నానాల గదిలోకి వెళ్ళి తలుపు మూసివేసి, తన కణతపై పిస్తోలతో కాల్చుకుని మరణించినదని తెలుస్తున్నది.

నగరంలో పడపుగత్తె హత్య

(మన విలేకరి)

హైదరాబాదు, జనవరి 22

నేటిమధ్యాహ్నం ఇక్కడ కడుమల్లి గిరి ప్రాంతంలోని గ్రీకార్‌రెంట్ వద రాష్ట్ర వ్యవసాయ మధ్యవర్తుల్లో ఒక శ్రీ శంకరప్పను కనుకొనబడింది. ఈమె మృతకళేవరంపై కత్తితో పొడిచిన గాయాలు ఉన్నవి. ఈమె పేరు "ఇక్బాల్" అని ఎరుపు వృత్తిలో ఉన్నట్టి ఆమె తండ్రి మిగుర్తించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కడియంలో మత్స్య పారిశ్రామిక క్షేత్రం

శ్రీ సి. నరసింహం ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

రాజమండ్రి, జనవరి 22

